## వైద్యులకు ఘన సన్మానం



**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ భీష్మ, డాక్టర్ వేంకటేశంలను రంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కో కన్వీనర్, మాజీ ఎంపీటీసీ బండిగారి విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో BTS వార్డు సభ్యులు గడ్డం రమేష్ గౌడ్, మహమ్మద్ పాషా, రామసాని మోహన్ రెడ్డి, బండిగారి రాజు గౌడ్, ముడెపు ప్రవీణ్ గౌడ్, దర్నముని గోవర్ధన్ ముదిరాజ్, కొండోజు బాలకృష్ణ చారి, చింతకింది నాగరాజు, బాల్‌రాజు యాదవ్ తదితరులు పాల్గొని వైద్యులను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఏఐఐఈఏ నిరంతరం పోరాడుతుంది

❖ ఘనంగా ఏఐఐఈఏ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిరంతరం పోరాడుతుందని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సూర్యాపేట బ్రాంచి అధ్యక్షులు ఎల్. మోహన్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ ఎల్ఐసి కార్యాలయం వద్ద బుధవారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. భీమా రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని యూనియన్ పోరాడుతుందని ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉండి సమిష్టి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఐఈఏ సూర్యాపేట బ్రాంచ్ కార్యదర్శి డి, ప్రభాకర్, నాయకులు కె, రామయ్య, బి, శంకర్, ఎం, సంజీవయ్య, జి, భిక్షం,వి, శివకుమార్, ఎం, రవీందర్, సందీప్, సువర్ణ, హరిశంకర్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌ను సన్మానించి ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రమేష్




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** మండల పరిధిలోని రత్నపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించి అభినందించారు. ప్రీప్రైమరీ విద్యార్థుల విద్యాప్రమాణాలు, బోధన తీరుపై కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు డి. మహేష్‌ను శాలువా కప్పి సన్మానించి ఇతర ఉపాధ్యాయులను అభినందించారు.

# రోడ్డా... మీ సొంత జాగీరా?





❖ *ఇష్టారాజ్యంగా మట్టి పోసి ప్రజలకు నరకం.. చూస్తూ ఊరుకుంటున్న నాగోల్ సర్కిల్ అధికారులు!*

**దశ, పెద్ద అంబర్‌పేట్:** మల్కాజిగిరి నగరపాలక సంస్థ పరిధిలోని నాగోల్ సర్కిల్-పెద్ద అంబర్‌పేట్ రెడ్డి కాలనీ (గత 9వ వార్డు )లో కొందరు నిర్మాణదారులు ప్రభుత్వ రహదారులనే తమ సొంత ఆస్తిగా భావిస్తూ ఇష్టారాజ్యంగా మట్టి, కంకర పోసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల కళ్లముందే ఈ వ్యవహారం జరుగుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త భవనాల నిర్మాణం కోసం రోడ్డు స్థాయిని ఏకపక్షంగా పెంచేయడంతో ఇప్పటికే నిర్మించిన ఇళ్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్లు, ద్విచక్ర వాహనాలు ఇళ్లలోకి వెళ్లడం, బయటకు రావడం కష్టంగా మారిందని, వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ రహదారులను తమ అవసరాలకు అనుగుణంగా మార్చుకునే అధికారం నిర్మాణదారులకు ఎవరు ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నా నాగోల్ సర్కిల్ అధికారులు మౌనంగా ఉండటం వెనుక కారణమేంటని నిలదీస్తున్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రోడ్లను యథాస్థితికి తీసుకురావడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

లేనిపక్షంలో సామూహిక ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ప్రజా రహదారులను ఆక్రమించి ఇష్టానుసారంగా మార్పులు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

## లంబాడీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలి: భూక్య రాజు నాయక్

❖ *ఘనంగా లంబాడి హక్కుల పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు*




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** లంబాడీలు రాజ్యాధికార దిశగా అడుగులు వెయ్యాలని లంబాడి పోరాట హక్కుల సమితి అధ్యక్షుడు, మెగ్య తండ సర్పంచ్ భూక్య రాజు నాయక్ అన్నారు. బుధవారం సూర్యపేట జిల్లా కేంద్రం పాత మార్కెట్ యార్డులో లంబాడి హక్కుల పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బెల్లయ్య నాయక్ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా గిరిజన హక్కుల సాధన కోసం సమితి నిరంతర పోరాటం చేస్తోందన్నారు.

గిరిజనులకు సంబంధించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. లంబాడీలు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులై రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బెల్లయ్య నాయక్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ధారావత్ బిక్షం నాయక్, రమేష్ నాయక్, శ్రీరామ్ నాయక్, అంగోతు శ్రీకాంత్ నాయక్, శ్రీను నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



❖ *పట్టణంలోని ప్రముఖ వైద్యులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని మమత హోటల్ నందు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని ప్రముఖ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్ రావు పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్యవైశ్యుల కుటుంబాలలో ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు డాక్టర్లు తక్కువ ఫీజులు తీసుకునే విధంగా డాక్టర్లతో మాట్లాడుతున్నామని అన్నారు. ఆర్యవైశ్య కుటుంబ హెల్త్ కార్డు స్కీమ్ త్వరలోనే ప్రవేశపెడతామని ఆయన అన్నారు. ఇందుకుగాను వైద్యులతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ తాను పట్టణ అధ్యక్షులు అయిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో వైద్యులకు సన్మానం చేయడం సంతోషంగా వుందని అన్నారు. పట్టణంలోని వైద్యులతో మాట్లాడి పేద ఆర్యవైశ్యులకు తక్కువ ఖర్చుతో వైద్యం లభించే విధంగా తగిన చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సామాజిక సేవకులని వారు అన్ని కార్యక్రమాల్లో ముందు ఉంటారని అన్నారు. తన హాస్పటల్ నందు పేదలకు తాను తక్కువ ఖర్చుతోనే వైద్యం చేస్తున్నానని, పేద ఆర్యవైశ్యులు వస్తే వారికి కూడా తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్లు మీలా సందీప్, తోట కిరణ్, విజయ మోహన్, బిక్కుమల్ల రాజేష్, బండారు సుమ, భరత్, సి ఎ చైతన్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, ఆర్య వైశ్య సంఘం నాయకులు బిక్కుమళ్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్ కుమార్, రాచకొండ శ్రీనివాస్, నూనె సత్యనారాయణ, మొరిశెట్టి కోటేశ్వరరావు, మిట్టపల్లి రమేష్, దోగుపర్తి ప్రవీణ్, కుంచపర్తి రాజశేఖర్, గుండా వెంకన్న, కక్కిరేణి ప్రసాద్ చల్లా సత్యనారాయణ, కందిబండ ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు




**దశ ఓయూ :** సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అఖిలేష్ యాదవ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు మూడెత్తుల మల్లేష్ యాదవ్, అధ్యక్షులు డాక్టర్ కాయిత సతీష్ ల ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు వారు నాటారు. అలాగే భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమాజ్ వాది పార్టీ జాతీయ నాయకులు బొట్ట మధు మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు సామాజిక న్యాయం అందించడానికి అఖిలేష్ యాదవ్ ఆశాజ్యోతి గా కనపడుతున్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని ఉత్తరప్రదేశ్లో సాధించిపెట్టి దీని ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలకు అఖిలేష్ యాదవ్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. బి ఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అఖిలేష్ యాదవ్ నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తి అని పేర్కొన్నారు. అఖిలేష్ యాదవ్ ఆర్మీని ముందుకు తీసుకుపోవడానికి తమ వంతు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరో అతిథి డాక్టర్ రామ్ షఫర్డ్ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో సమాజ్ వాది పార్టీకి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఇందుకు ములాయం సింగ్ యాదవ్ తో పాటు నేడు అఖిలేష్ యాదవ్ సామాజిక న్యాయ సిద్ధాంతంతో ఓబీసీలకు చేస్తున్న కృషి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ ఏపీ సెక్రటరీ తేజోవతి, ఉప్పల్ స్టేడియం సెక్రటరీ భవాని యాదవ్, డాక్టర్ వీరమల్లు యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, అప్పం మధు, గొల్ల చందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్ పనితీరు, పోలీస్ ప్రణాళికను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనునిత్యం పెరుగుతున్న ప్రజల, వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ అత్యంత ప్రణాళికతో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం ఎక్స్ రోడ్ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగింది. బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ ట్రాఫిక్ సిగ్నల్స్ ల పనితీరు, పోలీస్ సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ సునీత, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం లతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీని పునరుద్ధరించి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించామని తెలిపారు, ప్రజలు వాహనదారులు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. వాహనదారులు పాదాచారుల ప్రయాణానికి అనుకూల వాతావరణం కల్పించడంలో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని సర్దుబాటు చేయడానికి ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం అన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ ప్రణాళిక మేరకు సిగ్నల్స్ ఏర్పాటు చేశామని వాహనదారులు, ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరిస్తూ ప్రయాణం చేయాలని ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని సూచించారు. స్థానిక వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని కోరారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
గురువారం
02-07-2026

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM



## నిరుపేద కుటుంబానికి 'మేము సైతం' ట్రస్ట్ ఆర్థిక సాయం



**దశ,మణుగూరు:** మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన రేగళ్ళ శామ్యూల్ (25) హైబీపీ కారణంగా గుండెపోటుతో మృతిచెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి, తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా శామ్యూల్ కుటుంబానికి అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి మూర్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు పి. జగన్మోహన్, గాజులవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టి.జి.ఎం.డి.సి. హామీతో నిరాహార దీక్ష విరమణ



**దశ, పినపాక:** వీరాపురం ఇసుక రీచ్ వివాదానికి పరిష్కారం, రెండు ఆదివాసి సొసైటీలకు సమన్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ శ్రీగిరి లక్ష్మి సొసైటీ సభ్యులు చేపట్టిన నిరాహార దీక్షను టి.జి.ఎం.డి.సి. (పి.ఓ.) హామీతో మంగళవారం విరమించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారం నుంచి పది రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి మాట్లాడుతూ, అధికారుల హామీని స్వాగతిస్తున్నామని, నిర్ణీత గడువులో అమలు చేయాలని కోరారు. రెండు ఆదివాసి సొసైటీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హామీలు అమలు కాకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని శ్రీగిరి లక్ష్మి సొసైటీ సభ్యులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అలెం కోటి, శ్రీగిరి లక్ష్మి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు ఘన సన్మానం



**దశ,అశ్వాపురం:** శివకామేశ్వరి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు నివాసంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ నివాసానికి విచ్చేసిన అదనపు కలెక్టర్‌ను దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పలువురు స్థానిక అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, శివకామేశ్వరి గ్రూప్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## డాక్టర్స్ డే సందర్భంగా సింగరేణి వైద్యులకు ఘన సన్మానం



**దశ,మణుగూరు:** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా మణుగూరు సింగరేణి ఆసుపత్రిలో సేవలందిస్తున్న వైద్యులను ఏరియా టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. వైద్యులకు శాలువాలు కప్పి, పూల మొక్కలు, మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్యులు రేయింబవళ్లు అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సైతం సేవలందిస్తూ కార్మిక వర్గానికి అండగా నిలుస్తున్న ప్రతి వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. "వైద్యో నారాయణో హరి" అనే నానుడిని సార్థకం చేస్తున్న సింగరేణి వైద్యుల సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్ కుమార్, ఇజ్రాయిల్, జంగం రాజ్‌కుమార్, కమటం పరమేష్ కుమార్, బొడ్డుల ప్రవీణ్ కుమార్, గూగులోత్ రమేష్ నాయక్, రాజయ్య, కళ్యాణ్, కోళ్ళ రాము, రఘు, జ్యోతి, సర్వేశ్, ఎట్టి సారమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మిస్తారు...

- ❖ నిస్వార్థమైన వైద్య సేవలు ప్రాణాన్ని నిలబడతాయి...
- ❖ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య సేవలు అమలు..
- ❖ సేవ దృక్పథంతో వైద్య సేవలు..
- ❖ చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ దినోత్సవ వేడుకలు



**దశ బూర్గంపాడు:** అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మణిస్తారని, నిస్వార్థమైన సేవలు అందించి వైద్య శాఖలో ప్రాణాన్ని నిలబెట్టే డాక్టర్లు గొప్ప వారు అవుతారని చేయూత ట్రస్ట్ వారు అన్నారు. బుధవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా బూర్గంపాడు మండల పరిధిలోని మొరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి వైద్యాధికారి డాక్టర్ నగేష్ కి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు ఘనంగా శాలువా తో సన్మానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఒక ట్రస్టు ద్వారా అప్పుడప్పుడు సేవలు అందిస్తుంటే వైద్యులు మాత్రం నిరంతరం ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యంగా సేవలందిస్తూ గొప్పవారిగా పేరుపొందుతున్నారన్నారు.

వైద్య వృత్తి దేవుడిచ్చిన వరంగా మలుసుకొని రోగులను చిరునవ్వుతో ఆప్యాయతగా పలకరించి ట్రీట్మెంట్ కు ముందు పలకరింపుతో జబ్బులు నయం చేసే గొప్ప వరంగలిగిన వారు వైద్యులని పేర్కొన్నారు. బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా గత రెండు నెలల క్రితం డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేష్ సేవలు అమోఘమని అన్నారు. రెండు నెలల కాలంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 13 కి పైగా ఫ్రీ డెలివరీ చేయటం పల్స్ పోలియో వంటి కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయటం, ఒక ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందే ప్రథమ వైద్యం తోనే ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం ప్రతి ఒక్కరికి అందించే విధంగా పక్కా ప్రణాళికతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ముందస్తుగా చర్యలు చేపట్టడం ఫ్రీ డెలివరీలపై ఎక్కువ ఫోకస్ పెట్టి కుటుంబాలను ఆర్థిక భారం నుండి తగ్గించుటమే కాకుండా తల్లి బిడ్డ ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య వృత్తికే మంచి పేరును తీసుకొస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తో పాటు అందులో పని చేస్తున్న వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తమ ట్రస్ట్ నుండి వైద్య శాఖకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా నిలబడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ వైస్ చైర్మన్ కే .నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు సెనగ మల్లేష్, సిహెచ్ఓ విజయ, హెచ్విఓలు రమణ, వెంకట నరసమ్మ, ఫార్మసిస్ట్ తులసి, ల్యాబ్ టెక్నీషియన్ రామ నరసయ్య, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి లు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలి..

- ❖ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి

**దశ,మణుగూరు:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐఏడబ్ల్యూయూ, సీఐటీయూ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహించి కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కనీస వేతనం అమలు చేయడంతో పాటు, పనిదినాలను పెంచి గ్రామీణ పేదలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని కోరారు. వ్యవసాయానికి ఎరువుల సబ్సిడీలను పునరుద్ధరించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల నాగమణి, రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లం రాజు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొడిశాల రాములు, కోండ్రు గౌరీ, సున్నం మల్లేష్, ముడుసు భాగ్యమ్మ, కోసం కళ్యాణి, చీమల మల్లయ్యతో పాటు సీఐటీయూ, ఏఐకేఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## ఓ పాలకుల్లారా పట్టిం ఏది...

- ❖ అధ్వానంగా మారిన రహదారి.
- ❖ గుంతల మయంగా మారిన రహదారితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు...
- ❖ ప్రమాదకరంగా మారిన మసీద్ రోడ్డు...
- ❖ వర్షపు నీటితో నిండిన గుంతలు.. వాహనదారులకు చుక్కలు...
- ❖ స్కూల్ విద్యార్థులు, ప్రజలకు నిత్యం ఇబ్బందులు...
- ❖ వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్



**దశ బూర్గంపాడు:** ఓ పాలకుల్లారా అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని పట్టింపేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బూర్గంపాడు మండలం సారపాకలోని మసీద్ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి రహదారి పూర్తిగా అద్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డంతా నీటితో నిండిన గుంతలుగా మారడంతో వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని, అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సారపాక మసీద్ రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# సారపాక వద్ద రూ. 2.90 కోట్ల గంజాయి పట్టివేత

- ❖ కంటైనర్ లారీలో రహస్య గది.
- ❖ ఒడిశా నుంచి యూపీకి స్మగ్లింగ్.
- ❖ ముగ్గురు అరెస్ట్, పల్సర్ బైక్, లారీ సీజ్



**దశ బూర్గంపాడు:** ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్‌కు భారీ ఎత్తున గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం సారపాక ఐ టి సి వెస్ట్ గేట్ వద్ద జరిగిన తనిఖీల్లో ఈ స్మగ్లింగ్ భారీగా వెలుగులోకి వచ్చింది. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, 30 వ తేదీన రాత్రి కంటైనర్ లారీని అనుమానించి తనిఖీ చేయగా, లారీలో ప్రత్యేకంగా నిర్మించిన రహస్య గదిలో దాచి ఉంచిన 581 కిలోల గంజాయి లభించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 2,90,58,000 గా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. లారీతో పాటు ఎస్కార్ట్‌గా వస్తున్న బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌పై వచ్చిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సహదేవ్ ,సురేష్ కుమార్, లు ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలానికి చెందిన డోగ్గి త్రినాథ్ నిందితుల నుంచి గంజాయి, కంటైనర్ లారీ, పల్సర్ బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. వారిపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ఈ స్మగ్లింగ్ ముఠాలో మరికొందరు సభ్యులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారి కోసం ప్రత్యేక బృందాలు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. త్వరలోనే వారిని పట్టుకుంటామని డిఎస్పీ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, అదనపు ఎస్సై నాగబిక్షం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.